విశాలాంధ్ర కృష్ణా జిల్లా

అంగన్‌వాడీల డిమాండ్‌లను సానుకూలంగా పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర - అవనిగడ్డ : అంగన్‌వాడీల సమస్యలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి సానుకూలంగా పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు వారి డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరసన దీక్షలు గురువారం 17వ రోజుకు చేరాయి. సిడిపిఒ కార్యాలయం వద్ద నిరసన తెలియచేస్తున్న అంగన్‌వాడీల వద్దకు ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు వెళ్ళి మీ డిమాండ్‌లను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వద్దకు తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అంగన్‌వాడీ యూనియన్ మహిళా నేతలు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం అందిస్తే పౌష్టికాహారంతో పాటు ఆరోగ్యంగా ఉండి ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి ఒక్కరిని ఆరోగ్యంగా ఉండేలా అంగన్‌వాడీ కార్యకర్తలే చూస్తారని అంగన్‌వాడీ కార్యకర్తల ప్రధాన డిమాండ్‌లను పరిష్కరించాలని సింహాద్రిని కోరారు. అంగన్‌వాడీ మహిళా యూనియన్ నేతలు, కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించాలి

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర, మచిలీపట్నం : వైయస్సార్ పింఛను కానుక, ఆసరా, చేయూత పంపిణీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లిలోని వారి క్యాంపు కార్యా లయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైయస్సార్ పింఛను కానుక, ఆసరా, చేయూత పంపిణీ కార్యక్రమాలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో వచ్చే జనవరి 1వ తేదీ నుండి పెంచిన 3000 రూపాయల నెలసరి పింఛన్లు లబ్ధిదారులందరికీ అంద జేస్తామన్నారు. పింఛను పంపిణీ కార్యక్రమాన్ని జనవరి 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సంబంధిత శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఒక పండుగ వాతావరణంలో నిర్వహి స్తామన్నారు. అలాగే వచ్చే జనవరి 23వ తేదీన వైయస్సార్ ఆసరా పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ, వార్డు సచివాలయం స్థాయి నుండి మండల డివిజన్ స్థాయి లో అధికారులు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమాన్ని జనవరి 31వ తేదీ వరకు కొనసాగిస్తామన్నారు. వైయస్సార్ చేయూత కార్యక్రమాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి 5వ తేదీన ప్రారంభించి 45 నుండి 60 సంవత్సరాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు 75 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం విజయవాడలో వచ్చే ఏడాది జనవరి 19వ తేదీన ఆవిష్కరిస్తున్న సందర్భంగా జిల్లాలో గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో 5 మంది చొప్పున ఎస్సీలను ఎంపిక చేసి విజయవాడకు పంపించడం జరుగుతుందన్నారు. ఆరోజున అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఎస్సీ కాలనీలలో సామాజిక న్యాయం ఏ విధంగా జరిగింది, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి తదితర అంశాల పైన ప్రజలందరికీ వివరించడం జరుగుతుందన్నారు. మాజీ మంత్రివర్యులు మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (నాని) మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్, కార్పొరేటర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్లు,కౌన్సిలర్లు తదితర ఎన్నిక కాబడిన ప్రతి స్థాయిలోని ప్రజాప్రతినిధులు అందరూ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సన్నద్ధంకావాలని ఆదేశించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నెలవారి పింఛన్ 3వేల రూపాయల వరకు పెంచుకుంటూ పోతామని చెప్పిన విధంగా జనవరి ఒకటో తేదీ నుండి 3వేల రూపాయలు పింఛన్లు వృద్ధులు, వితంతువులు, చేనేత కల్లుగీత కార్మికులు ఒంటరి మహిళలు మత్స్యకారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు ప్రతి ఒక్కరూ పాల్గొనేలా బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పామర్రు అవనిగడ్డ శాసనసభ్యులు అనిల్ కుమార్ కైలే అనిల్ కుమార్ సింహాద్రి రమేష్ బాబు డీఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం టీడీపీతోనే సాధ్యం

టీడీపీ ఇన్‌చార్జి వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అకావాలంటే టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత అది సాధ్యమౌతందని టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలం వద్ద మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వలని చేస్తున్న సమ్మెకు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము మద్దతు ప్రకటించి సంఘీభావం దీక్షలో కుర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలన చూస్తుంటే హిట్లర్ పాలన గుర్తుకు వస్తుందన్నారు. గత 4న్నర సం॥లుగా నియంత పాలన చేస్తునరన్నారు. ఆనాడు పాదయాత్రలో అది చేస్తాం ఇది చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్, నేడు ఇచ్చిన హామిలను పూర్తిగా విస్మరించి అందిన కాడికి దోచు కుంటున్న రన్నారు. చనిపోయిన 3గురు పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50వేల చొప్పున లక్షన్నర ఆర్థిక సహాయం తన సొంత నిధుల నుండి ఇవ్వండ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు వద్దాది నాగరాజు, మాజీ కౌన్సిలర్ వసంతవాడ పెద్దదుర్గారావు, పంద్రాజు సాంబశివరావు, గద్దం ప్రకాష్ దాస్, మిక్కిలినేని రమేష్, బాంబాయి శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాములు సురక్షితంగా ఉంచండి

విశాలాంధ్ర - మచిలీపట్నం : ఈవీఎం గోదాము సురక్షితంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలో భాగంగా గురువారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు నిల్వ చేసిన గోదామును తనిఖీ చేశారు. గోదాములోని సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు లెక్క ప్రకారం ఉన్నాయా లేదా గోదాము తాళం చెవులు పక్కాగా ఉన్నాయా లేదా లాగ్ బుక్ ప్రకారం అన్ని వస్తువులు పద్ధతి ప్రకారం సరిగా ఉన్నాయా లేదా పోలీసు బందోబస్తు గట్టి పోలీసు బందోబస్తు ఉందా లేదా పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. జెసిబి, రోలర్లతో మట్టిని చదును చేస్తున్న పనులను పిచ్చి మొక్కలను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆర్డిఓ కార్యాలయం నుండి ఈవీఎం గోదాము వరకు సిసి రోడ్డును పక్కాగా నిర్మించాలన్నారు. అంతే కాకుండా కలెక్టరేట్ వచ్చే సందర్శకులకు ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరుగుదొడ్లను త్వరగా నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్ డిటి శ్యామ్, ప్రణాళిక వాస్తు కళా నిలయం విజయవాడ ప్రొఫెసర్ ప్రాజెక్టు మానిటరింగ్ పిడి కె.వి.రావు పాల్గొన్నారు.

మండలి బుద్ధప్రసాద్ పార్టీ మారటం..అసత్య ప్రచారం

విశాలాంధ్ర అవనిగడ్డ : గత 2 రోజులుగా సోషల్ మీడియా వ్యాప్తంగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు అనే వార్తలకు ఆయన కుమారుడు జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ (రాజా) వివరణ ఇచ్చి గురువారం చెక్ పెట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను గందరగోళంలోనికి పడవేయడానికి మాత్రమే కొందరు సోషల్ మీడియాలో ఇటువంటి దుచ్ఛర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. తన తండ్రి ఎల్లప్పుడూ అభివృద్ధిని కోరుకునే వారని చంద్రబాబు నాయుడు హయాంలో మాత్రమే అభివృద్ధి జరుగుతుందని నమ్మే వ్యక్తి తాము తెలుగుదేశం పార్టీ వీడేదీ లేదని, సోషల్ మీడియాలో బుద్ధప్రసాద్‌పై జరుగుతున్న తప్పుడు కథనాలపై అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆయనతో పాటు అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు యాసం చిట్టిబాబు, కర్రా సుధాకర్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, నేతలు కురాకుల ప్రసాద్, గుడివాక నరహరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందాం : కాగిత

విశాలాంధ్ర - బంటుమిల్లి : మన రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవలసిన తరుణం ఆసన్నమైనదని, ప్రతి ఒక్కరి ఆయుధమైన ఓటుతో జగన్ రెడ్డి పాలనకు స్వస్తి పలుకుదామంటూ పెడన నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. బంటుమిల్లి మండలం నాగాన్నాచెరువు గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం ఇంటింటికి వెళ్లి రాబోయే రోజుల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేయబోయే వాగ్దానాలను వివరించి బాండ్లు పంపిణీ చేయడం జరిగింది. కాగిత మాట్లాడుతూ 2024లో జరగబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ పొత్తుతో వెళుతున్న ఎలక్షన్‌కు మీరందరూ సహకరించి ఈ రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని కాగిత కోరారు.రేపు రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయాలని ఉద్దేశంతో అన్ని వర్గాలను కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా ప్రణాళిక సిద్ధం చేసి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు, చోరంపూడి సర్పంచ్ రేవు గోపాలకృష్ణ, నాగన్న చెరువు గ్రామస్తులు నడ సుబ్బారావు, బాలాజీ, గుబ్బల వెంకటేశ్వరరావు, టీడీపీ యూత్ నాయకులు కళ్యాణ్ పాల్గొన్నారు.

బ్లేడు దొరికింది కత్తి చేజారింది

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : విచిత్రమైన పేర్లతో మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో ఐరన్ దొంగతనం చేస్తున్న ఇద్దరు వ్యక్తుల్లో బుధవారం ఒకరు దొరకగా మరొకడు జారుకున్నాడు. వివరాల్లోకి వెళితే ఆసుపత్రి ప్రమాణంలో కొంత కాలంగా ఇనుము, ఇనుప సామాన్లు మాయం కావడంతో నిఘా పెట్టడంతో, దొంగతనానికి అవకాశం లేక ఎయిర్ కండిషనర్‌కు ఉన్న కాపర్ వైర్ దొంగతనం జరగడం విధితమే. సెక్యూరిటీ సిబ్బందిలో ఒకరు మఫ్టీలో పేషంట్‌లా తిరుగుతూ పర్యవేక్షించడం ఆ వ్యక్తిని గుర్తించని దొంగలు ఈరోజు ఆసుపత్రి వెనక పైపులు కోస్తుండగా పోలీసుల సహకారంతో వారిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే ఒక వ్యక్తి దొరికాడు. మరొక వ్యక్తి పారిపోయాడు. విచిత్రం ఏమిటంటే దొరికిన వ్యక్తి పేరు బ్లేడు పారి పోయిన వ్యక్తి పేరు కత్తి. ఈ ఇరువురు బందరు చుట్టుపక్కల ఇనుము దొంగతనం చేసి ఆ డబ్బుతో గంజాయి సేవిస్తారని ఆ క్రమంలో ఇతను విచక్షణ కోల్పోయి బ్లేడుతో తన శరీరాన్ని తానే కోసుకుంటాడని తేలింది. బ్లేడును మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నామని, పారిపోయిన కత్తిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు.

శరవేగంగా పోర్టు పనులు : పేర్ని నాని

విశాలాంధ్ర, మచిలీపట్నం : అనుకున్న సమయం కంటే ముందే పోర్టు నిర్మించి తీరుతామని మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్నినాని అన్నారు. గురువారం పోర్టు పనులు పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 2024 జూన్ నాటికి మొదటి బెర్త్ నిర్మాణం పూర్తి చేసి షిప్‌ను తీసుకొస్తామని, ఇప్పటివరకు నార్త్ వాటర్ బ్రేక్ కోర్ లైన్ 250 మీటర్లు, సౌత్ వాటర్ బ్రేక్ కోర్ లైన్ 1400 మీటర్లు పూర్తయిందని, అంటే 70 శాతం పూర్తయిందని మిగిలిన 30 శాతం ఫిబ్రవరి నాటికి పూర్తి చేసి తర్వాత టాప్ లేయర్ వేస్తామని అన్నారు. మొత్తం 1923 ఎకరాల భూ సేకరణ జరిగిందని హైవే నుండి ఫోర్ట్ వరకు 6.5 కిలో మీటర్లు రోడ్డు నిర్మాణం కోసం ఇంకా 250 ఎకరాల భూసేకరణ కావలసి ఉందన్నారు. చిలకలపూడి పెడన మధ్య రైల్వే లైన్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. బొగ్గు నిల్వ చేయడానికి 70 ఎకరాల విస్తీర్ణంలో భూమిని శుద్ధి చేశామన్నారు. కరెంటు సబ్‌స్టేషన్ అనుమతులు వచ్చాయని, మచిలీపట్నం నుండి పోర్టు వరకు మంచినీటి పైప్లైన్ వేస్తున్నామన్నారు. పైలింగ్ వర్కు కొరకు 16 మీటర్ల లోతున బోర్లు పోస్తున్నామని, సాయిల్ టెస్టింగ్ ప్రక్రియ పూర్తి చేసి బ్లాక్పింగ్ చేస్తామని అన్నారు. పోర్టు నిర్మాణానికి 516 కోట్లు అవుతాయని అంచనా వేశామని, ఫోర్టు పూర్తయితే అనేక పరిశ్రమలు రావడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.

భూమి హక్కుల చట్టం వెంటనే రద్దు చేయండి : న్యాయవాదులు

విశాలాంధ్ర - మచిలీపట్నం : భూమి హక్కుల యాజమాన్య చట్టం 2022 వెంటనే రద్దు చేయాలని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తుంగల హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భూమి హక్కుల యాజమాన్య చట్టం 2022 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, తుంగల హరిబాబు, న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి, కొట్టే రఘురాంల ఆధ్వర్యంలో న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు మచిలీపట్నం జిల్లా కోర్టు నుండి కోనేరు సెంటర్ వరకు బైక్ ర్యాలీతో వెళ్లి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూహక్కుల యాజమాన్య చట్టం 2022 ద్వారా వాటిల్లే నష్టం వివరిస్తూ, వివిధ కూడళ్లలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత మాసంలో అమల్లోకి తెచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు, 2022 (ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కుల చట్టం, 2022) ప్రజల పాలిట యమపాశం కాబోతుందని ఆయన వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల పాటు ప్రజలతో మమేకమై సేవలు చేసిన రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవిన్యూ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ ఇక ముందు మూతపడ బోతున్నాయని, చట్టం ప్రకారం భూ ప్రాధికార సంస్థ, టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టీఆర్ఓ) నియమితమైన తరువాత ప్రజల తాలూకు స్థిరాస్తులన్నీ అట్టి టిఆర్వో పరిధిలోకి వెళ్లిపోతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు, మట్ట వెంకట సుబ్బారావు, న్యాయవాదులు, కేఎస్ ఆంజనేయులు, డి.పోతురాజు, అజ్మతున్నీ సాబేగం, జి శ్రీనివాస్, గుండు ప్రకాష్, ఎంపిఎస్ కొండయ్య, ఎంఎస్ఎల్వీ ఫణి కుమార్, జి రమాదేవి, లావణ్య, శరణ్య, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి.వి.ఫణి కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బంటుమిల్లి : అక్రమంగా జారీచేసిన భూ హక్కు చట్టన్ని వెంటనే రద్దు చేయాలంటు చెపట్టిన న్యాయవాదుల రిలే నిరాహారదీక్ష గురువారం రెండవరోజుకు చేరుకుంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని చట్టలను పేదల భూహక్కులను మింగే నల్ల చట్టలను ఏపి ప్రభుత్వం తీసుకువచ్చి భూకబ్జాదారులకు రాచబాటలు వేసే చట్టలను రద్దు చెయ్యాలంటూ బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయవాదులు విదులు బహిష్కరించి రెండవరోజు కోర్టు బయట రిలే నిరహార దీక్షలు చేపట్టారు. బంటుమిల్లి కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు యాళ్ళ సోమశేఖర్ (శ్యాంబాబు) మాట్లాడుతూ ఎందరో న్యాయనిపుణులు, మేధావులు తిరస్కరించిన ఏపి ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ను ఏ విధమైన చర్చ లేకుండా ఏకపక్షంగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా చట్టన్ని చేయడం ఎంతవరకు సమంజసమని ఏపి ప్రభుత్వన్ని ప్రశ్నించారు. దీక్ష శిబిరంలో న్యాయవాదులు కూనపురెడ్డి వీర రాంబాబు, పళ్లెం వెంకటేశ్వరరావు, అంగర రంగనాథ్, తమ్మన సురేష్, సుధాబత్తుల సురేష్, పులి పవన్ కుమార్ కుర్చున్నారు. పెడన నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్, కూనపురెడ్డి వీరబాబు, జొన్నలగడ్డ కొండలరావు, ప్రజాసంఘాల నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ గోష్, ముత్యాల నాగేశ్వరరావు, జనసేన నాయకులు పంచకర్ల సురేష్ తదితరులు న్యాయవాదులకు మద్దతు తెలిపారు.

అంగన్‌వాడీ వర్కర్లకు బాసటగా ఉంటా

వెనిగండ్ల రాము

విశాలాంధ్ర - గుడ్లవల్లేరు: రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు తమ డిమాండ్ల కోసం అలుపెరగకుండా ధర్నా నిర్వహిస్తుండగా గుడ్లవల్లేరు మండలానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలకు వెనిగండ్ల రాము మద్దతు తెలిపారు. వారి ఇబ్బందులు అడిగి తెలుసుకుని వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు పరిచాలని కోరారు. అలాగే జీతాలు లేక ఇబ్బంది పడుతున్న మండలంలోని అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన వెనిగండ్ల రాము సొంత తోబుట్టువులా నూతన సంవత్సర కానుకగా నూతన వస్త్రాలను గుడ్లవల్లేరు మండల టీడీపీ ఇంఛార్జి కొసరాజు బాపయ్య చౌదరి ఆధ్వర్యంలో గ్రామ టీడీపీ నాయకులచే ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు అందించారు. అలాగే భవిష్యత్తులో అంగన్వాడీ కార్యకర్తలకు ఇలాగే బాసట నిలుస్తామని రాము తెలిపారు. దాంతో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలందరూ వెనిగండ్ల రాము తమపై చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.

'పోస్ట్ కార్డుల ఉద్యమం'

విశాలాంధ్ర - కూచిపూడి : ఈనెల 12 నుంచి మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి చేస్తున్న నిరంతర నిరవధిక సమ్మె, రిలే నిరాహార దీక్ష కార్య క్రమంలో భాగంగా 17వ రోజైన గురువారం ఒక అడుగు ముందుకేసి పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టారు. అంగన్వాడి సిబ్బంది ప్రదర్శనగా తరలి వెళ్లి పోస్ట్ ఆఫీస్ లో సీఎం రాసిన కార్డులను వేశారు. ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ,ఘంటసాల ,చల్లపల్లి మండలాల్లో గల అంగన్వాడి సిబ్బంది ప్రతిపక్ష నాయకునిగా ఉన్న సమయంలో ఇచ్చిన హామీలను అమలుపరచి ఆదుకోవాలని ముఖ్యమంత్రికి తమ లేఖల ద్వారా వేడుకొన్నారు. అనంతరం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

పెదపారుపూడి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పామర్రు సిడిపిఓ పరిధిలో సుమారు 400 పోస్ట్ కార్డులు రాసి పోస్టు ద్వారా తమ సమస్యలు పరిష్కరించాలని పంపుతున్నట్లు అంగనవాడి కార్యకర్తల యూనియన్ పామర్రు నియోజకవర్గ అధ్యక్షురాలు కొడాలి ఉమారాణి ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు, వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావికాస్‌కు ఇంటర్నేషనల్ అవార్డు

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల ఇండోనేషియల్ నిర్వహించిన బాలిపెక్ట్ 2023 నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ స్టాంపు ఎగ్జిబిషన్‌లో విద్యావికాస్ విద్యార్థులు ప్రదర్శించిన పోస్టల్ అడ్మినిస్ట్రేషన్ స్టాంప్స్ సేకరణకు ఇంటర్నేషనల్ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం విద్యావికాష్ విద్యార్థుల ప్రతిభ అన్నారు. గురువారం స్థానిక పాఠశాలలో డైరెక్టర్ కొమ్మినేని సాంబశివారావును అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి దేవు నరసింహారావు, పాఠశాల డైరెక్టర్ ముప్పాల సుబ్బారావులు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్టాంప్ ఎగ్జిబిషన్‌లో ఇండియాలో 9 అవార్డులు రావడడం జరిగిందన్నారు. అందులో విద్యావికాస్ సిల్వర్ మెడల్ సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో బ్రౌంజ్ మెడల్

విశాలాంధ్ర అవనిగడ్డ : 67వ నేషనల్స్ స్కూల్స్ గేమ్స్‌లో అండర్ 14 స్థాయిలో వాలీబాల్ గేమ్‌లో దేశ స్థాయిలో 3 వ స్థానం పొంది బ్రౌంజ్ మెడల్ అందుకున్న గుర్రాల మోహన్ సంజయ్‌ను పులిగడ్డ ఎపిఆర్ స్కూల్ ప్రధానాచార్యుల్ ఎస్.టి.పి కుమార్ అభినందించారు. ఇటీవల ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో జరిగిన 67వ నేషనల్ స్కూల్స్ గేమ్స్‌లో అండర్ 14 స్థాయిలో వాలీబాల్ గేమ్ ఆడి ఢిల్లీ , తెలంగాణా రాష్ట్రాలను ఓడించి దేశ స్థాయిలో 3వ స్థానంలో బ్రౌంజ్ మెడల్ సాధించిన గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విదార్థినిని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.టి.పి కుమార్, పి.ఇ.టి జి వీర కుమార్, ఉపాధ్యాయులు గురువారం పాఠశాలలో జరిగిన కార్య క్రమంలో అభినందించారు.

దయచూపమంటూ సీఎంకు వేడుకోలు

విశాలాంధ్ర - బంటుమిల్లి : దయచూపవయ్య జగనయ్య అంటు అంగన్వాడి కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి పోష్టు కార్డులు పంపుతూ నిరసన చేశారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం 17వ రోజు సమ్మెలో భాగంగా ముఖ్య మంత్రికి పోస్ట్ కార్డుల ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలు గౌరవనీయుల ముఖ్యమంత్రికి అంటు సమస్యలు, డిమాండ్స్‌తో కూడిన పోస్ట్ కార్డులు పోస్ట్ చేయడం జరిగింది. ప్రజాసంఘాల నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ పోస్ట్ కార్డులు ఉద్యమనేది ఈనాటిది కాదని, స్వతంత్ర పోరాటం నుంచి ఈ కార్యక్రమం ఉందని, మా దేశం మాకు కావాలని మాకు స్వతంత్రం ప్రకటించాలని కోరుతూ బ్రిటీష్ రాణి కి టెలిగ్రాఫర్ పంపించిన సందర్భం కూడా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ పెడన బంటుమిల్లి కుర్తి వెన్ను మండలాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సభ్యుల కుటుంబాలకు అండగా ఉంటుంది

- చైర్ పర్సన్ రామకృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర - ఘంటసాల : కొడాలి పిఎసిఎస్ మెంబర్ల కుటుంబాలకు బ్యాంక్ ఎప్పుడు అండగా ఉం టుందని పిఎసిఎస్ చైర్పర్సన్ పరు చూరి రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కొడాలి పిఎసిఎస్‌లో మెంబర్లుగా ఉంటూ ఇటీవల మరణించిన డొక్కు వీరప్రసాద్, బొల్లా నాగేశ్వ రరావు, నల్లూరి బాల తిరుమల, కుటుంబాలకు రూ 10,000/- చొప్పున వారి వారి కుటుంబ సభ్యులకు గురువారం చెక్కులు అందజేయడం జరిగింది ఆయనతోపాటు డైరెక్టర్లు వెలివెల వెంకటేశ్వరరావు, తుమ్మల గంగాధర్రావు, సెక్రటరీ తుమ్మల ఆది నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - గుడివాడ : టిడిపి రాష్ట్ర అధిష్టానం అదేశాల మేరకు గురువారం గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో పట్టణం 11వార్డులో బూత్ నంబర్ 78,79,80లో నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ ప్రచార కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముళ్ళపూడి రమేష్‌చౌదరి, నాయకులు సయ్యద్ జబీన్, యూనిట్ ఇంచార్జి కరిములాకల, చంద్రం, సుజాత, మోబిన్, మల్లిక, పాల్గొన్నారు.

రొయ్యలకు ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించాలి

విశాలాంధ్ర అవనిగడ్డ : రొయ్యలకు గతంలో ప్రభుత్వం నిర్ణయించి మద్దతు ధరను ఇప్పించాలని ఆంధ్ర ప్రదేశ్ సాంద్రాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాక కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ చెరువులలో ఆక్వా కల్చర్ ప్రారంభించిన మొదలు పట్టుబడి పట్టేవరకు ఆక్వా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీడు, ఫీడ్ లతో పాటు పెరిగిన మందులు, విద్యుత్ ధరలు రైతులను ఆర్థికంగా కృంగతీస్తున్నాయని లకనం ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి మద్దతు ధరకు కూడా కొనుగోలు దారులు కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్త పరిచారు. 100 కౌంట్‌కు కనీసం 250 రూపాయల ధర ఉండాలని, ఆన్‌లైన్‌లో కొనుగోలు జరిపి సకాలంలో రైతులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర అవనిగడ్డ : కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందె శ్రీరామమూర్తి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీరరాఘవులు గురువారం ఉదయం వంతెన సెంటర్‌లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. దేశ రూపు రేఖలు తీర్చి దిద్ది ప్రతి భారతీయుడి గుండెల్లో నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, నరహరిశెట్టి శ్రీమన్నారాయణ ఉన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

రెగ్యులర్ చేయండి లేదా కనీస వేతనం ఇవ్వండి

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలోని ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైమ్ అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయలని లేదా కనీస వేతనమైనా ఇవ్వాలని ఏపీ ఎయిడెడ్ కాలేజిస్ పార్ట్ టైమ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అరిగ జోషీరావు డిమాండ్ చేశారు. గురువారం ధర్నా చౌక్ వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జీవో నంబరు 328 ప్రకారం పార్ట్ టైమ్ లెక్చరర్లుగా పనిచేస్తున్నామని తెలిపారు. అయితే 2005లో గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో 35 వల్ల ఎయిడెడ్ పోస్టులు నిలిపివేయడం జరిగిందన్నారు. ఆ సమయంలో యాజమాన్యం తమను పార్ట్ టైమ్ అధ్యాపకులుగా నియమించుకోవడంతో రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమను రెగ్యులర్ చేయాలంటూ మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలతో పాటు 2018లో ప్రజాసంకల్ప యాత్రలో వైయస్ జగన్మోహన్‌రెడ్డికి విన్నవించామన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా పలు మార్లు అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు జక్కంపూడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో సీఎంను కలవడం జరిగిందన్నారు. స్పందించిన సీఎం జగన్ 10 సం.లు సర్వీసు ఉన్న వారిని డిగ్రీ కళాశాలల్లో, 5సం.లు ఉన్నవారిని జూనియర్ కళాశాలల్లో కనీస వేతనం అమలు చేయాలని తన వ్యక్తిగత కార్యదర్శి దనుంజయ రెడ్డిని ఆదేశించినట్లు తెలిపారు. కానీ సీఎం ఆదేశాలు ఇప్పటివరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సీఎం స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ ధర్నాలో అసోసియేషన్ సభ్యులు బి శ్రీనివాసులు, రాము, బి రాజన్న, సి హెచ్ వెంకట మురళి కృష్ణ, ఎం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తిరుపతమ్మ టోల్ గేట్ వల్ల భక్తులకు, గ్రామస్తులకు ఇబ్బందులు!

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వద్ద వచ్చే భక్తుల వాహనాలకు టోల్ గెట్ ఏర్పాటు చేయగా దానిని ప్రవేట్ వ్యక్తులు వేలం పాట ద్వారా హెచ్చు పాట పాడి. పాడి న వ్యక్తి వచ్చే వాహనాలు వద్ద పైసలు ఒచుళ్లు చేస్తుంటారు.. పాట దారుడు అమ్మ వారి ప్రాంగాణంలోకి వచ్చిన వాహనాలు వద్ద వసూలు చేయాలి కానీ పాట దారుడు ప్రవేట్ వ్యక్తుల ను ఏర్పాటు చేసుకుని అధిక రుసుము వసూలు చేస్తున్నా ఆలయ అధికారులు చూసి చూడనట్లు పోతుంటారు.కానీ ప్రతి రోజు 24 గంటలు వసూలు చేస్తుంటారు. ప్రతి శుక్రవారం. ఆదివారం. వెలసంఖ్యలో భక్తులు వాహనాలు రావడం తో ఆలయం వెలుపల రోడ్డు పై వాహనాలు ఆపి టోల్ గెట్ రుసుము వసూలు చేయడంతో కాలి నడకన వచ్చే భక్తులకు.కా లినడక వచ్చే గ్రామస్తులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ప్రతి ప్రభుత్వ అధికారులకు. ఆలయ అధికారులకు తెలుసు కానీ పాట దారుడు అధికార పార్టీ కీ చెందినవారు కావడంతో భయపడే పరిస్థితి ఏర్పడింది కనుక అధికార పార్టీ గ్రామంలోని ప్రజా ప్రతినిధులు కానీ మండల ప్రజా ప్రతినిధులు కానీ లేకపోతే నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు కానీ ఈ సమస్యను పరిష్కరించాలని భక్తులు ప్రజలు కోరుకుంటున్నారు..

అమ్రిత సాయిలో ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల సమీపం లోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విజయవాడ కు చెందిన ఆంధ్ర హాస్పిటల్స్, అమరావతి కంటి ఆసుపత్రి, దుహితా డెంటల్ హాస్పిటల్స్, హెచ్ సి జి కేన్సర్ హాస్పిటల్స్ విజయవాడ వారి సౌజన్యంతో "ఉచిత మెగా వైద్య శిబిరం "ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ శ్రీ కె. రామ్మోహన రావు తెలియ చేసారు. అమ్రిత సాయి యన్.యస్.యస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్న వారిని పరీక్షించి తగు సలహాలు సూచనలతో పాటు మందులను సిఫారసు చేసారు. అంతే కాకుండా కిడ్నీ, ఎముకలు, కంటి, దంత, కేన్సర్ మొదలగు వాటికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. అందరికి బి.పి, షుగరు, ఇ.సి.జి పరీక్షలను ఉచితంగా జరిపారు. సెక్రటరీ, కరస్పాండెంట్ శ్రీ కె. రామ్మోహన రావు మాట్లాడుతూ కంచికచర్ల, పరిటాల, గని ఆత్కూరు, కొత్త పేట గ్రామ ప్రజల తో పాటు కళాశాల సిబ్బంది కోసం ఈ వైద్య శిబిరంను ఏర్పాటు చేశామని, ఇటువంటి సేవా కార్యక్రమాలను అమ్రిత సాయి ఎల్లప్పుడూ నిర్వహిస్తూ ఉంటుందని తెలియచేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.యమ్.శశిధర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం లో మొత్తం 250 మందికి పైగా పరీక్షలు నిర్వహించినట్లు తెలియ చేసారు. ఈ వైద్య శిబిరంలో పరిసర గ్రామ ప్రజలు, కళాశాల ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, యన్.యస్.యస్ కో ఆర్డినేటర్ పి శ్రీనివాస రావు, క్యాంపస్ ఇంచార్జి టి.కోటేశ్వరరావు మొ ఎం వారు పాల్గొన్నారు.

కంది పంటలో అధిక దిగుబడి

విశాలాంధ్ర - వత్సవాయి: డాక్టర్ కే ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం యొక్క ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణం రాజు ఆధ్వర్యంలో కంది పంట లో క్షేత్ర దినోత్సవం కన్నెవీడు గ్రామంలో నిర్వహించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కృష్ణంరాజు మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మిషన్ వారి సౌజన్యంతో సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలు భాగంగా పప్పు ధాన్యా ల లో అధిక దిగుబడి నిచ్చే కంది రకాలు అయినటువంటి ఎల్ ఆర్ జి-52, ఎల్ఆర్జి 133-33 రైతులకు ఇవ్వడం జరిగింది. ఈ పథకం ద్వారా అధిక దిగుబడి నిచ్చే మేలైన రకాలను రైతుల చేరువలో తీసుకు వెళ్లడం ఉద్దేశం అని తెలిపారు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కంది పంటను రైతులకు చూపించి దాని యొక్క ముఖ్య లక్షణాలను రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ పిఎన్ శివప్రసాద్ రాజనర్సింహ డాక్టర్ ఐ వెంకటరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు

పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - గంపలగూడెం : మండలంలోని పెనుగొలను గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం నాడు గ్రామ సర్పంచ్ సంగెపు. లలిత చేతులు మీదుగా 62 మంది పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు స్ఫూర్తి బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఇనపనూరి. మొక్కంటి, ప్రధానోపాధ్యాయులు ఎం.క్రిస్టఫర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

29న వివంత ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ల సమావేశం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: ఈ నెల 29న వివంత ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ల సమావేశం నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అహ్మదాబాద్కు చెందిన వివంత ఇండస్ట్రీస్ లిమిటెడ్ కాన్సెప్ట్ లైజేషన్ నుండి అమలు వరకు ప్రాజెక్ట కోసం కన్సల్టెన్సీ టర్కి సొల్యూషన్స్ అందించడంలో నిమగ్నమై ఉందన్నారు. షేర్ స్వాప్ రేషియోను పరిశీలించడానికి ఆమోదించ డానికి కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 29న సమా వేశమ వుతారన్నారు. కంపెనీ తదుపరి తరం టెక్ వ్యాపా రాలపై దృష్టి సారించి, డ్రోన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రోబోటిక్స్, ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఛార్జింగ్ ఛార్జిం స్టేషన్తో సహా కొత్త వర్టికల్స్‌కి వెంచర్లను మార్చడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. 2013లో స్థాపించబడిన వివంత ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనేది ఒక సివిల్ కన్స్ట్రక్షన్ ఇంజనీరింగ్ కంపెనీ, ల్యాండ్ సర్వే ప్రొక్యూర్మెంట్, ప్రాజెక్ట్ డిజైనింగ్, ఫిస్కల్ స్టడీస్, ఫండింగ్, మార్కెటింగ్ సర్వీసెస్తో సహా అనేక రకాల సేవలను అందిస్తుందనీ వివారించారు.

కళాకారులకు అందుబాటులో హనుమంతరాయ గ్రంథాలయం

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : కళాకారులకు, బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా హనుమంతరాయ గ్రంథాలయం ఆడిటోరియం ఇవ్వబడుతుందని గ్రంథాలయం కమిటీ గౌరవ అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్ తెలిపారు. హనుమంతరాయ గ్రంథాలయం ఆడిటోరియం ఆఫీసు ప్రారంభం జరిగిన అనంతరం ఆయన ఆ నిర్ణయం తీసుకున్నారు. ఆఫీసును ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ ఆడిటోరియం సాంస్కృతిక కార్యక్రమాలకు మాత్రమే ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో చిన్న చిన్న ఫంక్షన్లకు కూడా ఇవ్వటం జరుగుతుందని వారి వారి ఆర్థిక స్థితిని గమనించి అందుబాటులో ఉండే విధంగా ఆడిటోరియం ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయానికి అన్ని విధాల సహాయ సలహా సహకారాలను అందిస్తానని తెలిపారు. కళాకారులకు, మిగిలిన వారికి మరింత సౌకర్యంగా ఉండేట్లు ఆడిటోరియంను ఏసీ హాలుగా తీర్చిదిద్దేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కార్యదర్శి నీలం దుర్గారావు తెలిపారు. అధ్యక్షులు దోగిపర్తి శంకరరావు మాట్లాడుతూ ఆడిటో రియంకు చేయవలసినది ఎంతో ఉందని ప్రజల అభిరుచులను బట్టి సాంకేతికతను ఉపయోగించి అధునాతనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి మెహబూబ్ అజాం, పర్యవేక్షకులు సత్యనారాయణ రాజు, భుజంగరావు, గ్రంథాలయ నిర్వాహకులు కృష్ణప్రియ, గ్రంథాలయ నిర్వాహకులు అరుణ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ : భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఐ 38వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో కుమ్మరిపాలెం సెంటర్‌లోని కొరగంజి శేఖర్‌బాబు విగ్రహం వద్ద వందలాది మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు దివంగత కమ్యూనిస్టు నేతలు తమ్మిన పోతరాజు, ఉప్పలపాటి రామచంద్రరాజు, కొరగంజి శేఖర్‌బాబు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పేదలకు ఆహారపదార్థాలు వడ్డించారు. పోరాటాలు మాత్రమే కాకుండా సేవా కార్యక్రమాల్లో పాల్గొనటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, పార్టీ డివిజన్ కార్యదర్శి టి.పూర్ణయ్య, పార్టీ నాయకులు బాపనపల్లి రవి, కోటా రాంబాబు, నడకుదిటి వెంకటే శ్వరరావు, అహ్మదాలి, శంషుద్దీన్, సిహెచ్. నాంచారమ్మ, అండిమాని నాగమణ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సామాజిక భవన్ నిర్మాణానికి సహకరించండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బావాజీపేట రైవస్ కాలువ ఒడ్డున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక భవన్ నిర్మాణం కోసం సహకరించాలని అంబేద్కర్ యువజన సంఘం నాయ కులు, డివిజన్ కార్పొరేటర్ కొండాయ గుంట మల్లీశ్వరి బలరామ్ ద్వారా సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వినతి పత్రం అందజేశారు. సామాజిక అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు కొండాయ గుంట రాము,పసుపులేటి రమేష్,పోతుల విల్సన్ రాజు,బావాజీ పేట స్థానికులు ప్రేమ్ జి,జక్కుల కోటేశ్వర రావు,సీతా రామయ్య,పి, సాయి, స్థానిక యువకులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం నియామకం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ముదిరాజ్ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా సుధా కర్, వెంకట్రామయ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా దుర్గారావు , కాశిరాజు, విజయవాడ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్సులుగా దేశబోయిన నాగు , వేమారెడ్డి వీరబాబులను నియమించినట్లు ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి కృష్ణమోహన్ ముదిరాజ్ ప్రకటించారు. గురువారం మధ్యాహ్నం స్థానిక మధురానగర్ కమ్యూనిటీహాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని విమర్శించారు . ముదిరాజ్ కార్పొరేషన్ కి రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్ల నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు . ముదిరాజ్ కులస్తుల సమస్యలను మ్యానిఫెస్టోలో పెట్టిన పార్టీలకే ముదిరాజ్ కులస్తుల మద్దతు ఉంటుందని కృష్ణమోహన్ ప్రకటించారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల నాయకులు సుధాకర్, దుర్గారావు, నాగు, రమణి, వెంకట్రామయ్య, వీరబాబు , నీలం నర్సింహారావు, విజయ, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు

'గడపగడపకు- మన ప్రభుత్వం'

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలంలోని కొత్తపేట గ్రామంలో "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్‌లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు ప్రజలకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలు తీరుకు సంబంధించి ప్రతి ఒక్కరినీ కలిసేందుకు, వారి యోగ క్షేమాలతో పాటు ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందుతున్న ఆర్థిక ప్రయోజనాలను వివరిచేందుకే గడపగడపకు - మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

సీఎంకు పోస్టు కార్డులు

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో అంగన్వాడీ లు చేపట్టిన సమ్మె 17 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బి రాము మాట్లాడుతూ 17 రోజులు అవుతున్న లక్షలాది మంది మహిళలు రోడ్డెక్కి తమ సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వన్ని కోరుతున్న ఏమాత్రం కూడా చీమకుట్టినట్లుగా కూడా లేదని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ తెలంగాణ కంటే వెయ్యి రూపాయల అదనంగా ఇస్తానన్న హామినీ అమలు చేయాలని గ్రాడ్యుటీ పిఎఫ్ ఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సి ఎమ్ జగన్ కు పోస్టు కార్డులు పంపి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు మధుకుమారి, అంజమ్మ, విశాలక్షి, సువర్చల, రత్నకుమారి, మేరి, లక్ష్మి, నాగచంద్రిక, జానమ్మ, ఉమారాణి, లీలామణి, శేఖరాణి పాల్గొన్నారు.

బెజవాడ రాజారావు స్కూల్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ విద్యాధరపురంలోని బెజవాడ రాజారావు స్కూల్ విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. 9వ తరగతి చదువుతున్న సంగిరెడ్డి గరుకార్తీకేయ అమరావతి బాలోత్సవం 6వ పిల్లల పండుగ ఇటీవల సిద్దార్థ ఆడిటోరియంలో జరిగింది. ఈ బాలోత్సవ పోటీల్లో బహుమతిని అందుకున్నాడు. స్పెల్ బీ ఇంగ్లీష్ సీనియర్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించాడు. బహుమతులు గెలుపొందిన విద్యార్థికి పాఠశాల కరస్పాండెంట్ బెజవాడ రాజారావు అభినందనలు తెలిపి ప్రత్యేక బహుమతిని అందచేశారు. సెక్రటరీ శ్యామ్ ప్రకాష్, ప్రిన్సిపాల్ కేవీఎల్.ప్రసన్న, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సునీత, అభినందనలు తెలియజేశారు.

గ్లూకోవిటా బోల్ట్స్‌తో మోటు పత్లు మాగ్నెట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎనర్జీ సప్లిమెంట్ విభాగంలో తిరుగులేని నాయకునిగా ఉన్న గ్లూకోవిటా బోల్ట్స్, భారతదేశంలో అత్యంత ఇష్టపడే పిల్లల వినోద ఫ్రాంచైజీ ఫ్లాగ్‌షిప్ షో మోటు పత్లు నికెలోడియన్‌తో తన అద్భుతమైన భాగస్వామ్యాన్ని టీవీసీ ద్వారా ప్రకటించింది. భారతీయ మీడియా సంస్థలలో అతి పెద్ద వ్యాపార విభాగమైన వయాకామ్ 18 కన్స్యూమర్ ప్రోడక్ట్స్‌తో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా మా వినియోగదారులను అర్థం చేసుకుంటూ, వారిని ఆకట్టుకునే బ్రాండ్‌గా నిలుస్తుంది. మోటు పత్లు మాగ్నెట్ ఆఫర్ భారతదేశంలో నంబర్ వన్ టూన్స్ మోటు పత్లు ప్రపంచాన్ని శక్తివంతతను, మనోజ్ఞతను ఒక్కచోటుకు తీసుకువస్తుంది. ప్రతి ప్యాక్ బోల్ట్‌తో, బాలలు తమకు ఇష్టమైన మోటు పత్లు పాత్రలను కలిగిన అయస్కాంతాన్ని అందుకుంటారు.

వేణుగోపాల స్వామి కళ్యాణం

విశాలాంధ్ర- కంచికచర్ల: గొట్టుముక్కల గ్రామంలో గురువారం శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహాలను గ్రామానికి చెందిన యరమాస శివరామ ప్రసాద్, శ్రీనివాసరావు, సూరపనేని జీవన, పెనుముచ్చు రాము దేవాలయానికి బహూ కరించారు. గురువారం స్వామివారి కి దేవేరులకు శాంతి కళ్యాణం పెనుముచ్చు రాము, లక్ష్మి దంపతులు పీటల మీద కూర్చుని స్వామివారి కల్యాణం జరిపించారు.

కారు ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): కారు ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన విజయవాడ బందరురోడ్డు డీవీ మనోర్ హోటల్ వద్ద జరిగింది. విశ్వనాథ్, గిద్దులూరుకు చెందిన రవికుమార్ (31) ద్విచక్రవాహం పై డీవీ మనోర్ వద్ద యూటర్న్ తీసుకునే సమయంలో కారు ఢీకొట్టింది. వెనుక కూర్చున రవికుమార్‌కు బలమైన గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. విశ్వనాథ్‌కు స్వల్పగాయాలయ్యాయి. ఈ మేరకు కృష్ణ లంక పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్‌ల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: మున్సిపల్ ఉద్యోగులు, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం 3వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటీయు ఆధ్వర్యంలో కార్మికులు ఎన్ టి ఆర్ సర్కిల్ నుండి బస్పాడు కోడలు వరకు కార్మికులు నిరసన కార్యక్రమం చేశారు అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపి అనంతరం కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటీయు నాయకులు ఎస్ రామనాథం మాట్లాడుతూ మున్సిపల్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, క్లాప్ ఆటోల డ్రైవర్లకు 18500 రూపాయలు వేతనం ఇవ్వాలని, మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులు, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గాట్యూటీ, సగం జీతం, పెన్షన్ ఇవ్వాలని, పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్ అమలు చేయాలని, పంచాయతీలలో కరోనా, వరదలు, విపత్తుల సందర్భంగా కొత్తగా తీసుకున్న కార్మికులకు అప్కాస్ జీతాలు, హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎలకమ్మ, రంగమ్మ, తిరుపమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి నివాళులు

విశాలాంధ్ర- కంచికచర్ల: జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం కంచికచర్ల పట్టణంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. పట్టణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మందా వజ్రయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దేశం కోసం పుట్టిన పార్టీ అని, కాంగ్రెస్ పార్టీకి 139 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ అంతకు ముందే దేశం కోసం ఎంతో శ్రమించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు వేల్పుల శివకృష్ణ, కూచిపూడి మోహన రావు, ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు గంద్రల రత్నకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదుల పూర్ణచంద్రరావు షేక్ నాగులు మీరా షేక్ మోహిదీన్, గోగినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొండా రాజేశ్వరరావు ఆకస్మిక మృతి

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ మాజీ కార్యదర్శి కొండా రాజేశ్వరరావు గురువారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కొంతకాలంగా గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు. విజయవాడ యూనిట్ యూనియన్ కార్యదర్శిగా 2018 నుండి 23 వరకు పనిచేశారు. యూనియన్ కార్యకలాపాలలో ఆయన చురుగ్గా పాల్గొనేవారు, రచయితగా కొన్ని కవితలు కూడా రాశారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థలో కొంతకాలం సేవలు అందించారు. ఈనాడు దినపత్రికతో ఆయన జర్నలిస్టు ప్రస్థానం ప్రారంభమైంది. అనంతరం సాక్షితో సహా వివిధ దినపత్రకల్లో పనిచేశారు. ఆయన మంచి ఆర్టిస్ట్ కూడా. గతంలో ఆయన కొంతకాలం న్యాయవాద వృత్తిని కూడా చేపట్టారు.

కొండా రాజేశ్వరరావు మృతి వర్కింగ్ జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటు

రాజేశ్వరరావు అంతిమయాత్ర శుక్రవారం ఉదయం 11 గంటలకు సయ్యద్ అప్పల్ స్వామి కాలేజీ వెనుక ఉన్న వారి స్వగృహం వద్ద నుండి బయలుదేరుతుంది. అంత్యక్రియలు వాంబే కాలనీలోని స్మశాన వాటికలో జరుగుతాయని వారి సోదరుడు తెలియజేశారు. రాజేశ్వరరావు భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచల జయరాజ్, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, ఐజేయు కౌన్సిల్ సభ్యులు ఎస్కే బాబు, ఎం సాంబశివరావు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ రమణారెడ్డి,యూనియన్ కార్యవర్గ సభ్యులు జి రఘురాం, కుమార్, ప్రెస్ క్లబ్ కోశాధికారి హుస్సేన్, యూనియన్ నాయకులు భద్రం, తదితరులు ఉన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి షరీఫ్ రాజు తదిరులు రాజేశ్వరరావు భౌతికకాయానికి నివాళు లర్పించారు.

ఐజేయు, ఏపీయూడబ్ల్యూజే సంతాపం

రాజేశ్వరరావు అకాల మృతికి ఐజేయు అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి, ఏపీ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు ఐవి సుబ్బారావు, చందు జనార్ధన్, సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు,ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు వై.శివ,ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయభాస్కర్, ఐజేయు,కౌన్సిల్ సభ్యులు కె.అజయ్ బాబు,కృష్ణారావు, విజయవాడ యూనిట్ కార్యదర్శి సూర్య కిరణ్, కోశాధికారి బీవీ శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, జి.రామారావు, సామ్నా విజయవాడ అధ్యక్షులు సుబ్బారావు, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

తెలుగు ఉపాధ్యాయులు తెలుగు మహాసభలకు హాజరయ్యేందుకు 'ఆన్ డ్యూటీ' సౌకర్యం ఇవ్వండి.!

మంత్రి బొత్సా సత్యనారాయణకు ఆంధ్ర సారస్వత పరిషత్ విన్నపం

విశాలాంధ్ర- విజయవాడ: తెలుగు మహా సభలకు హాజరయ్యే తెలుగు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు "ఆన్ డ్యూటీ"సౌకర్యాన్ని, వెసులుబాటు ను కల్పించవలసినదిగా విద్యాశాఖా మంత్రి బొత్సా సత్య నారాయణను గురువారం ఆయన కార్యాలయంలో కలసి కోరినట్టు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. గతంలో 2013 జరిగిన తెలుగు మహాసభలకు ప్రభుత్వం ఈ సౌకర్యం కలిగించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విద్యాశాఖ సంచాలకులతో, విద్యాశాఖ కార్యదర్శితో ప్రత్యేక సమావేశంలో చర్చించి తప్పక సానుకూలంగా స్పందిస్తామని ఈ మేరకు మంత్రి హామీ ఇచ్చినట్లు చెప్పారు. ముఖ్య సంచాలకులు కేశిరాజు రాంప్రసాద్, శోభాయాత్ర సహ సంచాలకులు సుమేధ వెంకటరాజు, స్వర్ణ భారతి రామకృష్ణరాజు, లక్ష్మీ విద్యానికేతన్ ప్రవీణ్ కుమార్, రాష్ట్రీయ పండిత పరిషత్ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, పి సాంబయ్య, ఆంధ్ర సారస్వత పరిషత్ ఎన్టీఆర్ జిల్లా సంచాలకులు జి రామ అప్పారావు,నాగేశ్వరరావు మంత్రిని కలసినవారిలో ఉన్నారు.

డివిజనల్ రైల్వే హాస్పిటల్ అరుదైన శస్త్రచికిత్స

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైల్వే డివిజనల్ హాస్పిటల్‌లో 90 సంవత్సరాల వయస్సు ఉన్న వృద్ధురాలకు అరుదైన బైపోలార్ హెమియార్థ్రోప్లాస్టీ (బిహెచ్ఎ) విజయవంతంగా నిర్వహించింది. బిహెచ్ఎ అనేది ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సా ప్రక్రియ, ఇది తొడ ఎముక యొక్క మెడ పగుళ్లకు చికిత్స చేయడానికి సాధారణంగా ఉపయోగించబడుతుంది. ఈ ప్రక్రియలో తొడలో ఉన్న ముక్కను తీసివేసి భర్తీ చేస్తారు. చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం సౌరిబాల తెలిపిన వివరాలు ప్రకారం ఆర్థోపెడిక్ సర్జన్,డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురళి, అనస్థీషియాలజిస్ట్, డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరప్రసాద్ ఈ శస్త్రచికిత్స నిర్వహించారని తెలిపారు. శస్త్రచికిత్స జరిగిన వెంటనే రోగి బరువును తట్టుకోగలడని, వైద్యుల బృందం,నర్సింగ్ సిబ్బంది కృషిని డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ అభినందించారు.

DOCUMENT MISSING

I, **Gabbita Purushottama Prasad,** S/o (Late) Soma Sundara Rao, have Lost My **Original Document with Registered No. 592/1979 & R.S No. 26/AGRL/177** which is a Sale Deed, This Original Sale Deed Document was lost by me on date 20-12-2023. While I, was travelling on a two-wheeler, from my house to the Xerox Center Near Loyola College Road, when I, reached the Xerox Shop I, noticed that the bag containing the Original Link Document was missing. I searched a lot for the documents. But the Document was not found. The finder may please inform at my residence **Plot No. 91, H. No. 54-18-08, LIC Employeees Colony, 4th Lane, Opp. ITI College, Vijayawada-520 008, AP.,** or Contact me at

94407 71034